

ఎగ్జిబిషన్‌లో చేనేత వస్తువులను కొనుగోలు చేస్తున్న మహిళలు

ఆకట్టుకుంటున్న హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళా

వనస్థలిపురం, జూలై 4(ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం ఓపెన్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆల్‌ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ఎగ్జిబిషన్ అండ్ సేల్ విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరిశారీస్, బాగల్‌పూర్‌శారీస్, డిజైనర్‌శారీస్, కాంతా వర్క్స్‌శారీస్, హ్యాండ్‌బ్లాక్ ప్రింటెడ్‌శారీస్, లినెన్‌శారీస్, కలంకారీశారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీవేర్, డిజైనర్ బ్లౌజ్, లక్నోచికెన్, బనారస్‌శారీస్, ఖాదీ మెటీరియల్, పశ్మీనా, గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్‌షీట్స్, కొండపల్లి బొమ్మ ఇతర అనేక చేనేత ఉత్పత్తులు ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు అక్బర్‌అలీ మాట్లాడుతూ చేనేత కళాకారులను ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన హస్తకళా ప్రదర్శనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా పేరుగాంచిన చేనేత ఉత్పత్తులను తమ ఎగ్జిబిషన్‌లో ఉంచామన్నారు. ఈ ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10.30ల నుంచి రాత్రి 9గంటల వరకు మరో మూడు రోజులు మాత్రమే కాలనీవాసులకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసిన గౌతమినగర్ కాలనీవాసులు

కాలనీల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జూలై 4(ఆంధ్రజ్యోతి): కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ గౌతమినగర్‌కాలనీలో ఓపెన్‌జిమ్, స్పోర్టాక్ డ్రైనేజ్ మంజూరు చేసిన సందర్భంగా శుక్రవారం బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందు కు తీసుకెళ్తానని పేర్కొన్నారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

నాలా ఆధునికీకరణతో ముంపు సమస్యకు చెక్

చంపాపేట, జూలై 4(ఆంధ్రజ్యోతి): నాలా ఆధునికీకరణతో వరద ముంపు సమస్యకు చెక్ పెట్టవచ్చని కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్‌లోని బైరామల్‌గూడలో కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి శుక్రవారం పర్యటించి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ హరిజనవాడలో ఉన్న వరదనీటి కాలువను ఆధునికీకరణ చేయించనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈఈ కార్తీక్, ఏఈ సురేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు, నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు

మన్సూరాబాద్, జూలై 4(ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. పలు కాలనీల్లో డ్రైనేజీ పనుల నిమిత్తం శుక్రవారం హైదరాబాద్‌లోని జలమండలి కార్యాలయంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్‌కాలనీ, సీఎస్‌ఆర్‌కాలనీ, సీఆర్ ఎన్‌క్లేవ్, రాజారాజేశ్వర్‌కాలనీ, గాయత్రినగర్, బ్యాంక్‌కాలనీ, శ్రీకృష్ణహిల్స్ కాలనీ, వద్యాపతినగర్ తదితర కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ నూతన, పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుకోవాలి

వనస్థలిపురం, జూలై 4(ఆంధ్రజ్యోతి): కాలనీవాసులు తమ పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుకోవాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని చెత్త, ఇతర వ్యర్థ పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చెత్త వాహనంలోనే వేయాలన్నారు. కాలనీ వీధుల్లో పేరుకుపోయిన చెత్తకుప్పలను పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమణ కట్టడం కూల్చివేత

● పసుమాముల, తారామతిపేట ప్రభుత్వ భూమిలో బోర్డుల ఏర్పాటు

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుంట్లూర్ సర్వే నంబర్ 78లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన కట్టడాన్ని రెవెన్యూ అధికారులు శుక్రవారం కూల్చివేశారు. తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆర్ఐ రాంబాబు కుంట్లూర్‌లోని ప్రభుత్వ భూమిలో నిర్మించిన బేస్‌మెంట్‌ను సిబ్బందితో కూల్చివేయించారు. అనంతరం సదరు భూమిలో ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారు. పసుమాముల ప్రభుత్వ సర్వే నంబర్ 58, తారామతిపేటలోని సర్వేనంబర్ 470లోని ప్రభుత్వ భూమిలో బోర్డులను నాటించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కబ్జాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిలో బోర్డును నాటిస్తున్న ఆర్ఐ రాంబాబు



విద్యార్థులకు హెల్మెట్ ఉపయోగాన్ని వివరిస్తున్న ఎస్ఐ సోమ్‌నాథ్

విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై దృష్టిపెట్టాలి

కొత్తపేట : విద్యార్థులందరూ ట్రాఫిక్ నిబంధనలపై దృష్టి పెట్టాలని రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(టీటీఐ) ఎస్ఐ సంతోష్, ఎస్ఐ సోమ్‌నాథ్ బృందం సూచించారు. శుక్రవారం సరూర్‌నగర్ మండలం మోహన్‌నగర్ పరిధిలోని జడ్పీహెచ్‌ఎస్, గర్ల్స్, బాయ్స్ స్కూల్లో 372మంది విద్యార్థులకు వివిధ ట్రాఫిక్ నిబంధనలను పరిచయం చేశారు. ప్రధానంగా బైకులు, ఇతర ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ఉపయోగించాలని చెప్పారు. హెల్మెట్ బెల్టు పెట్టుకోవడం మరువరాదని, ఓ విద్యార్థి తలకు హెల్మెట్ పెట్టి బెల్టు ప్రాధాన్యతను తెలియజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మోహన్ కార్, సేఫ్టీ ట్రైనర్ ప్రవీణ్, సిబ్బంది లక్ష్మీనారాయణ, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు బాటసింగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎంపిక

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సాయి ఆదిత్య ఎంపికైనట్టు జడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో సాయి ఆదిత్యను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు సన్మానించారు. జూన్ 30న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ 12 విభాగం 60మీటర్ల పరుగు పందెంలో సాయి ఆదిత్య ఎంపికయ్యాడు తెలిపారు. ఈ నెల 6న హన్మకొండలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో సాయి ఆదిత్య పాల్గొననున్నట్టు చెప్పారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి

సరూర్‌నగర్, జూలై 4(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్‌లో నిర్వహించారు. కురుమ సంఘం బాలాపూర్ మండల కమిటీ అధ్యక్షుడు ఇబ్బి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కురుమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సిద్దాల దశరథతో కలిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిష్టగోని సదానందం కొమురయ్యకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కురుమ సంఘం బాలాపూర్ మండల ప్రధాన కార్యదర్శులు దొడ్డి మల్లికార్జున్, చినిగి రమేష్, సంఘం బడంగ్‌పేట్ మునిసిపల్ శాఖ అధ్యక్షుడు దేవరంటి వెంకటేష్, ఇబ్బి శ్రీనివాస్, వెంకటేశ్వర్, బల్వంత్, జెట్ట రవి, మల్లేశ్, బాలప్ప పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్యకు నివాళులర్పిస్తున్న బొడ్డుపల్లి కృష్ణ తదితరులు

జిల్లెలగూడలో..

మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చందచెరువు కట్ట మీద దొడ్డి కొమురయ్య ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సిద్దాల మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు పాల్గొని కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్యబీరప్ప, లార్డ్ బీరప్ప, మానికాశ్రీశైలం, పద్మాఅంజయ్య మాజీ వార్డు సభ్యులు సిద్దాల జంగయ్య, కురుమ సంఘం ప్రతినిధులు ధన్‌రాజ్, అంజయ్య, బాల్‌రాజ్, రమేశ్, బాబు పాల్గొన్నారు.



బాలాపూర్‌లో దొడ్డి కొమురయ్యకు నివాళులర్పిస్తున్న సదానందం, దశరథ, సత్యనారాయణ తదితరులు

న్యూ నాగోల్‌లో..

కొత్తపేట: దొడ్డి కొమురయ్య పోరాటం అందరికీ ఆదర్శమని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం న్యూ నాగోల్‌లోని ప్రజా సంఘాల భవనం ఎస్‌ఏ డాంగే భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం ప్రతినిధులు దండు నిరంజన్, సంగ సైదారావు, చెరుకు నాగభూషణం, ఎండీ హమీద్, జగన్‌యాదవ్, కే.మురళి, సీహెచ్.ఈశ్వర్ పాల్గొన్నారు.

వివేకానందుడికి ఘన నివాళి

సరూర్‌నగర్, జూలై 4(ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద వర్ధంతిని శుక్రవారం మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, కౌన్సిల్ బీఆర్‌ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి పాల్గొని వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సిద్దాల లావణ్యబీరప్ప, బొక్క రాజేందర్‌రెడ్డి, లార్డ్ బీరప్ప, జిమ్మలపల్లి ధనలక్ష్మీరాజ్‌కుమార్, మాదరి సురేఖరమేష్, గడ్డమీది రేఖాలక్ష్మణముదిరాజ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు పల్లె జంగయ్యగౌడ్, బంజారా సంఘం నాయకుడు దీప్‌లాల్ పాల్గొన్నారు.

ప్రెస్ కాలనీలో..

సైదాబాద్: భారతీయ ఆధ్యాత్మికతకు ప్రతీక స్వామి వివేకానంద అని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి కొనియాడారు. స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ప్రెస్ కాలనీలో వివేకానందుడి విగ్రహానికి కార్పొరేటర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు జంగం మధుకర్‌రెడ్డి, విశాల్, వెంకట్‌రెడ్డి, ఆనంద్, బీష్మాచారి కాలనీ ప్రతినిధులు శంకరాచారి, జితేందర్‌రెడ్డి, విజయ్ కుమార్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రెస్‌కాలనీలో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి

సామాజిక న్యాయ సమరభేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

ఎల్బీనగర్, జూలై 4(ఆంధ్రజ్యోతి): జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అంటూ రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎల్బీస్టేడియంలో ఏర్పాటు చేసిన సామాజిక న్యాయ సమరభేరి సభకు తరలిన ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు. హస్తినాపురంలో టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు బోయిని శంకర్‌యాదవ్, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీఎన్ స్థలో డివిజన్ మాజీ అధ్యక్షుడు నాగరిగారి దాస్ ఆధ్వర్యంలో తరలివెళ్తున్న బస్సులను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొట్ల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవిరాజు జెండాఊపి ప్రారంభించారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి

వనస్థలిపురం: హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో వనస్థలిపురం రైతుబజార్ నుంచి సభకు భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతు బజార్ చిరువ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్.శ్రీనివాస్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్‌రావు, తలారి రమేష్‌నేత తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్: సమరభేరి సభకు యాకుత్‌పురా నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో పార్టీ నేతలు తరలివెళ్లారు. సింగరేణికాలనీ చేర

విద్యార్థులే భవిష్యత్ హీరోలు : ఓయూ వైస్ చాన్స్‌లర్

సైదాబాద్, జూలై 4(ఆంధ్రజ్యోతి): 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారడంలో విద్యార్థులే భవిష్యత్ హీరోలని ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ మొలుగురం కుమార్ అన్నారు. శుక్రవారం చంపాపేటలోని మంద యాదవరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన నెక్సస్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ స్నాతకోత్సవం, విద్యార్థుల పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాము నేర్చుకున్న నైపుణ్యాలతో సామాజిక అభివృద్ధికి ఉపయోగపడేలా కృషిచేయాలని తెలిపారు. పరిశోధనలు, ఆవిష్కరణల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. సాంకేతిక నైపుణ్యాలతో చేసే పరిశోధనలు సమాజంలో అన్నివర్గాల వారి అభివృద్ధికి తోడ్పడేవిధంగా ఉండాలని, అప్పుడే చదివిన చదువుకు సార్థకత లభిస్తుందని అన్నారు. విద్యార్థులు అబ్దుల్‌కలాం, నెల్సన్ మండేలాల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గ్రంథాలయ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలంటే నిత్యం వార్తాపత్రికలు చదవాలని చెప్పారు. గ్రామీణ విద్యార్థులు పోటీ పరీక్షలపై మరింతగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పార్థసారథి, ప్రిన్సిపాల్ నిర్మల, వైస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.



సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న వైస్ చాన్స్‌లర్ మొలుగురం కుమార్

ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తయ్యేలా చూడండి

● తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి

హయత్‌నగర్, జూలై 4(ఆంధ్రజ్యోతి): తుర్కయంజాల్ మున్సిపాలిటీలో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు కృషిచేయాలని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి కోరారు. శుక్రవారం రాగన్నగూడ వార్డు కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు త్వరగా నిర్మాణాలు చేసేలా వార్డు అధికారులు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఇంకా ఎవరైన కొత్త లబ్ధిదారులు ఉంటే కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఆదే విధంగా రేషన్ కార్డు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు వచ్చేలా కృషిచేయాలని ఆదేశించారు. వందరోజుల ప్రణాళికలో పేర్కొన్న పనులను పూర్తి చేయాలన్నారు. ప్రధానంగా ట్రేడ్ లైసెన్సులను పునపరిశీలించాలన్నారు. డీఈతో పాటు మున్సిపాలిటీ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి

మూసారాంబాగ్‌లో బీజేపీని పటిష్టం చేయండి : రామచందర్‌రావు

చాదర్‌ఘాట్, జూలై 4(ఆంధ్రజ్యోతి): మూసారాంబాగ్ డివిజన్‌లో బీజేపీని మరింత పటిష్టం చేసేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచందర్‌రావు సూచించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావు కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు డివిజన్‌లో బీజేపీ పటిష్టతపై అడిగి తెలుసుకున్నారు. మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతం చేసేందుకు కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. రామచందర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీజేపీ భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుండది సురేందర్‌రెడ్డి, వి.రాంకోటేశ్వర్ రావు, తుమ్మలపల్లి రమేష్‌రెడ్డి, జక్కా మోహన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేష్‌పటేల్, మాజీ అధ్యక్షుడు యాదగిరి సురేందర్, మడిగెల లక్ష్మారెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచందర్‌రావుకు సన్మానిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట చెట్టెపై బాధితుడి నిరసన

● కోర్టు ఆదేశాల మేరకు రికార్డుల్లో పేరు ఎక్కించి పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 4(ఆంధ్రజ్యోతి): అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓ భూ బాధితుడు వినూత్న నిరసన చేపట్టాడు. తన ఒంటిపై ఉన్న షర్టు, ప్యాంటును విప్పేసి చెట్టెపై కార్యాలయ ప్రధాన గేటు ఎదుట కూర్చుని తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని ఏళ్లుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా తనకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న అక్కడికి చేరుకున్న అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు అతడిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. చంపాపేటకు చెందిన శంకర్‌రెడ్డి 2000లో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తట్టిఅన్నారంలోని సర్వే నంబర్ 109,110లో 6 ఎకరాలను 99 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నాడు. అనంతరం 2002లో సదరు భూమిని కొనుగోలు చేసేందుకు పట్టాదారుల వద్ద అగ్రిమెంట్ చేసుకున్నాడు. ఇద్దరి మధ్య భూ వివాదం తలెత్తడంతో ఇరువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ద్వారా ప్రీజు చెల్లించి 2016లో శంకర్‌రెడ్డి 6 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. దీంతో శంకర్‌రెడ్డి పేరుపై రెండు ఎకరాల భూమి రికార్డుల్లో నమోదు అయి పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చాయి. మిగతా నాలుగు ఎకరాలకు సంబంధించిన వివాదం కొనసాగుతూనే ఉన్నది. అయితే అప్పటి నుంచి నాలుగు ఎకరాల భూమికి సంబంధించిన పట్టాదారు పాసుబుక్ కోసం శంకర్‌రెడ్డి కుమారుడు గంగిరెడ్డి గిరిధర్‌రెడ్డి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. కాగా 2022లో ఆమోద డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం శంకర్‌రెడ్డికి చెందిన 6ఎకరాల భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి రికార్డుల్లో శంకర్‌రెడ్డి పేరును తొలగించి ఆమోద డెవలపర్స్‌పై పేరును నమోదు చేయించి పట్టాదారు పాసుబుక్‌లను పొందారు. అయితే ఈ విషయం తెలుసుకున్న శంకర్‌రెడ్డి కుమారుడు గిరిధర్‌రెడ్డి తమకు ఎలాంటి నోటీసు, సమాచారం ఇవ్వకుండా రికార్డుల నుంచి తమ పేర్లు ఎలా తొలగిస్తారని అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సదరు భూమిపై స్టేటస్ కో ఉండగా రికార్డుల్లో మార్పులు ఎలా చేస్తారని అధికారులను ప్రశ్నించారు. అప్పటి కలెక్టర్, తహసీల్దార్ డబ్బులు తీసుకుని వారికి అనుకూలంగా రికార్డుల్లో మార్పులు చేశారని గిరిధర్‌రెడ్డి ఆరోపించారు. మూడు ఏళ్లుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా తనకు న్యాయం జరగడం లేదని శుక్రవారం గిరిధర్‌రెడ్డి అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బట్టలు విప్పి చెట్టెపై కూర్చుని నిరసనకు దిగారు. కోర్టు ఆదేశాల మేరకు 6 ఎకరాలకు వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని గిరిధర్‌రెడ్డిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట దుస్తులు విప్పి చెట్టెపై నిరసన వ్యక్తం చేస్తున్న గిరిధర్‌రెడ్డి

ఆ భూమి కోర్టు పరిధిలో ఉన్నది : తహసీల్దార్

తట్టిఅన్నారంలోని సర్వే నంబర్ 109,110లోని భూమి కోర్టు పరిధిలో ఉన్నది. ప్రస్తుతం దానిపై స్టేటస్ కోఆర్డర్ ఉన్నది. కేసు కోర్టు పరిధిలో ఉండగా రికార్డుల్లో పేరు మార్చి పట్టాదారు పాస్‌బుక్‌లు ఇవ్వాలని గిరిధర్‌రెడ్డి డిమాండ్ చేస్తున్నాడు. వివాదం కోర్టు పరిధిలో ఉండడంతో పాసు పుస్తకాలు ఇవ్వడం కుదరదని గత నెల 21న గిరిధర్‌రెడ్డికి రాత పూర్వకంగా సమాధానం ఇచ్చినట్టు తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

వైస్‌చైర్మన్‌ను తొలగించాలి

ఓల్డ్‌మలక్‌పేట, జూలై 4(ఆంధ్రజ్యోతి): మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిపై వైస్‌చైర్మన్ దాడి చేయడాన్ని టీఎన్‌జీఓ కేంద్ర సంఘం తీవ్రంగా ఖండించింది. ఈమేరకు శుక్రవారం టీఎన్‌జీఓ కేంద్ర సంఘం నాయకులు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి మహబూబ్‌నగర్ మార్కెట్‌లో జరిగిన సంఘటనపై వివరించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడిచేసిన వైస్‌చైర్మన్‌ను వెంటనే పదవినుంచి తొలగించాలని మంత్రిని టీఎన్‌జీఓ కేంద్ర సంఘం నాయకులు కోరారు. సంఘం రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ సంచాలకులు సురేంద్రమోహన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో టీఎన్‌జీఓ కేంద్ర సంఘం నాయకులు ముజీబ్ హుస్సేని, వెంకటేశం, చిలక నర్సింహారెడ్డి, ముక్రం, సంతోష్, ఆశోక్, శ్రీనివాస్, వెంకటరెడ్డి, విజయ్‌కిషోర్, రేవంత్, శ్రీకాంత్, రవికుమార్, ఖలీద్, మురళి ఉన్నారు.



మంత్రి నాగేశ్వర్‌రావును కలిసిన టీఎన్‌జీఓ సెంట్రల్‌ఫోరం నాయకులు

సైదాబాద్ ఎస్ఐ సాయికృష్ణపై చర్యలు తీసుకోండి

సైదాబాద్, జూలై 4 (ఆంధ్రజ్యోతి): సివిల్, కుటుంబ తగాదాలలో తలదూరుస్తూ సెటిల్‌మెంట్లకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు పాల్పడుతున్న సైదాబాద్ ఎస్ఐ సాయికృష్ణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గిరిజన సంఘాల నేతలు శుక్రవారం సౌత్‌ఈస్ట్ డీసీపీ చైతన్య కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అంతేగాకుండా పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితులతో దురుసుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. సాయికృష్ణ వ్యవహారంపై విచారణ చేపడతే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. ఐందుకు సానుకూలంగా స్పందించిన డీసీపీ వెంటనే విచారణకు ఆదేశించారని నేతలు తెలిపారు. కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ మోతీలాల్‌నాయక్, మహిళా అధ్యక్షురాలు సక్కీబాయి, నేతలు మోహన్ నాయక్, హరినాయక్, దస్మానాయక్, సీపీఐ డివిజన్ కార్యదర్శి షేక్ మహమూద్ పాల్గొన్నారు.



డీసీపీ చైతన్యకుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న గిరిజన సంఘం నేతలు

బలిజగూడెంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయండి

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని బలిజగూడ గ్రామంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం గ్రామస్థులు, రైతులు ఏఈ నరేందర్‌నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో లోఓల్టేజీ సమస్యతో ఇండ్లు, వ్యవసాయ బావుల వద్ద మోటార్లు పొదడం జరుగుతుందని తెలిపారు. సమస్యను అధిగమించేందుకు గ్రామంలో 100కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఏఈని కోరారు. ఏఈ సానుకూలంగా స్పందించినట్టు గ్రామస్థులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర వీరస్వామిగౌడ్, వెంకటేష్, జ్ఞానేశ్వర్‌గౌడ్, సురేష్, రమేష్, రాజేష్ రైతులు పాల్గొన్నారు.

రెండు వేర్వేరు కేసుల్లో ఇద్దరు గంజాయి విక్రేతలు అరెస్ట్

హైదరాబాద్ సిటీ, జూలై 4(ఆంధ్రజ్యోతి): గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై నిఘా పెట్టిన ఎక్సైజ్ అధికారులు సరూర్‌నగర్, ధూల్‌పేట్‌లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లా పీఏపల్లి మండలం చింతతండాకు చెందిన నూనావత్ హనుమ సరూర్‌నగర్ అల్మాస్‌గూడ ప్రాంతంలో ఉంటున్నాడు. ఆదాయం కోసం గంజాయి తెచ్చి విక్రయిస్తున్నాడు. గంజాయి విక్రయాలపై సమాచారమందుకున్న ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ బృందం కాపుకాసి గంజాయి విక్రయిస్తున్న హనుమను అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 36కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో ధూల్‌పేటకు చెందిన బలిదేవ్‌సింగ్, మాయాబాయిలు గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయాలు చేస్తున్నారు. సమాచారమందుకున్న ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ సిబ్బంది మాయాబాయి ఇంటిపై దాడిచేసి 1:12 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం స్వాధీనం చేసుకున్న గంజాయితోపాటు మాయాబాయిని ధూల్‌పేట ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. మరో నిందితుడు బలిదేవ్‌సింగ్ పరారీలో ఉన్నట్టు ఎస్‌టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి తెలిపారు.



ఎక్సైజ్ పోలీసుల అదుపులో గంజాయి విక్రేత మాయాబాయి

అదుపుతప్పిన స్కూటీ : యువకుడికి గాయాలు

చంపాపేట, జూలై 4(ఆంధ్రజ్యోతి): పాదచారుడు సిగ్నల్‌రూల్స్ పాటించకపోవడంతో స్కూటీపై వెళ్తున్న వ్యక్తి అదుపుతప్పి ప్రమాదానికి గురైనాడు. కాటేదాన్‌లోని ఈసీఈ స్ప్రింగ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేస్తున్న కుషాయిగూడకు చెందిన అల్లం నాగరాజు(24) శుక్రవారం విధులలో భాగంగా టీఎస్ 08ఈఆర్ 2439నెంబరు స్కూటీపై ఓవైసీ ఆస్పత్రి వైపు నుంచి వస్తుండగా కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఐఎండీ ఎక్స్‌రోడ్ వద్ద పాదచారులు అంగోతు మోరిక, రాజేందర్‌నగర్ సిగ్నల్ రూల్స్‌ను పాటించకుండా అడ్డురావడంతో అతను అదుపుతప్పి కింద పడిపోయాడు. వెంటనే స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం ఎల్బీనగర్‌లోని శ్రీకర్ ఆస్పత్రికి తరలించారు. దీంతో అతని తలకు తీవ్రగాయాలయ్యాయి. నాగరాజు తండ్రి అల్లం శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్టు ఇన్‌స్పెక్టర్ కమలేశ్‌కుమార్ తెలిపారు.

మహిళను ఢీకొన్న వ్యాను: చికిత్స పొందుతూ మృతి

హయత్‌నగర్, జూలై 4(ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న మహిళను లారీ ఢీకొని తీవ్ర గాయాలకు గురై చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దఅంబర్‌పేట సాయినగర్‌కాలనీకి చెందిన కొమ్ము అలివేలు(60) శుక్రవారం మధ్యాహ్నం లక్ష్మారెడ్డిపాలెం వద్ద జాతీయ రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు నుంచి హైదరాబాద్ వైపుకు వస్తున్న అశోక్ లేలాండ్ కంపెనీకి చెందిన వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అలివేలుకు తీవ్ర గాయాలు కాగా హయత్‌నగర్‌లోని సన్‌రైజ్ ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ అలివేలు మృతిచెందారు. మృతురాలి కుమారుడు నర్సింహ ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



కొమ్ము అలివేలు మృతదేహం